RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 180 గురువారం, మే 01 2025 , పేజీలు - 4 వెల : 2/- | https://epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## కాంగ్రెస్ విజయం
# మోడీకి సీఎం రేవంత్ థ్యాంక్స్

### కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు

**హైదరాబాద్:** జనాభా లెక్కలతోపాటు కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర కేబినెట్‌కు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర నిర్ణయంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందన్నారు.రాహుల్ గాంధీ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్ తో రాష్ట్రంలో కులగణన చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైంది అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.మరోవైపు, మంత్రులు, కాంగ్రెస్ నేతలు కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని



స్వాగతించారు. కేంద్రం దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయమన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి దేశానికి దుక్సూచిగా మారిందన్నారు. కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని పొన్నం తెలిపారు.కుల గణన కేంద్రం నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనగణనతోపాటు కులగణన నిర్వహిస్తామనడం హర్షించదగిన విషయమన్నారు. రాహుల్ ఆలోచన మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టామన్నారు. కేంద్రం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడితో కులగణనకు ఒప్పుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అదే బాటలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

### మరో పదేళ్లు కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం..
## చర్చకు సిద్ధమా
### : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత , విపక్ష నేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పాలనపై అసత్యాలు చేబుతూ ప్రజలను మభ్యపె డుతున్నారని విమర్శించారు. హైదరా బాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతో విపక్ష నేతల తీరుపై మండిపడ్డారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ చేసిన కామెంట్స్‌కు సీఎం రేవంత్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ ఎందుకు అసెంబ్లీ రావడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లోనే ఉంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇదే తీరుతో రాబోయే తరాలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. అస్సలు బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రే పోషించడం లేదని .. ఆపార్టీ నేతలకు ప్రజల సంక్షేమం, సమస్యలు పట్టడం లేదని ఆరోపించారు.వచ్చే పదేళ్ల కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉటుందని .. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితం అవుతారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## షర్మిల హౌస్ అరెస్ట్ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్



**అమరావతి:**కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల హౌస్ అరెస్ట్ అయ్యారు. పోలీసులు ఆమెను గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ ఉదయం 10: 30 గంటల సమయంలో విజయవాడలోని ఆమె నివాసానికి పెద్ద ఎత్తున పోలీసులు చేరుకున్నారు. షర్మిలను అదుపులోకి తీసుకున్నారు. హౌస్ అరెస్ట్‌లో ఉంచారు. బయటికి వెళ్లడానికి అనుమతి లేదంటూ స్పష్టం చేశారు.ఈ విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హుటాహుటిన షర్మిల ఇంటికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఆమెను ఎందుకు హౌస్ అరెస్ట్‌లో ఉంచారంటూ నిలదీశారు. దీనిపై పోలీసుల నుంచి ఎటువంటి స్పష్టమైన కారణం రాలేదని చెబుతున్నారు.తనను అకారణంగా హౌస్ అరెస్ట్ చేశారంటూ షర్మిల ఆరోపించారు. ఎందుకు గృహ నిర్బందంలో ఉంచారో కనీసం కారణమైనా చెప్పాలంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## సింహాచలం ప్రమాదం
# మోదీ, చంద్రబాబు కీలక ప్రకటన

**విశాఖ :**విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకు నేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మరణిం చారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. ఈ ఘటన పైన ప్రధాని మోదీ స్పందించారు. సం తాపం తెలిపారు. పరిహారం ప్రకటించారు. సీఎం చంద్రబాబు సైతం ఈ ఘటన లో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ.. విచారణకు ఆదేశించారు. బాధిత కుటు ంబాల్లో వారికి దేవాదాయ శాఖ లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇవ్వనున్నారు.మోదీ స్పందనసింహాచలంలో ప్రమా



దంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏడుగురి మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకా ంక్షించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి నుంచి పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ.50,000ల చొప్పున పరిహారం ప్రకటించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ కౌంటర్ వద్ద ఉన్న ఓ గోడ కుప్పకూలడంతో ఈ ప్రమాదం జరిగింది.సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.


### తెలంగాణా బోనాల జాతరకు ముహూర్తం ఫిక్స్..
# గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మకు తొలిబోనం

**హైదరాబాద్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విశేషమైన పండుగలలో బోనాల పండుగ ఒకటి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనాల పండుగను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎన్నో సంవత్సరాలుగా ఆషాడమా సంలో బోనాల జాతరను నిర్వహించడం ప్రభుత్వ ఆనవా యితీగా వస్తుంది. ఇక ప్రస్తుతం 2025 సంవత్సరానికి సంబంధించి ఆషాడం బోనాల షెడ్యూల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.బోనాల పండుగ షెడ్యూల్ఈ షెడ్యూల్ ప్రకారం బోనాల పండుగను నిర్వహించనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 26వ తేదీన గోల్కొండలో బోనాలు ప్రారంభమవుతాయి. అదే రోజున గోల్కొండ జగదాంబి కా అమ్మవారికి తొలి బోనాన్ని సమర్పిస్తారు. ఇక అక్కడి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోనాలు ప్రారంభమవుతాయి. ఇక తెలంగాణ రాష్ట్రంలో చాలా ప్రత్యేకంగా చెప్పుకునే లష్కర్



బోనాలు జూలై 13వ తేదీన ప్రారంభమవుతాయి.లష్కర్ బోనాలను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. లష్కర్ బోనాలలో బోనాలు ముగిసిన మరుసటి రోజు రంగం నిర్వహించే ఆనవాయితీ కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది.ఇక జూలై 24వ తేదీన హైదరాబాద్ బోనాలు ముగుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్ బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. పోతరాజుల విన్యాసాలు, ఫలహారం బండ్ల ఊరేగింపులతో హైదరాబాద్లో చాలా ఘనంగా ఆషాడం బోనాలు నిర్వహిస్తారు.తెలంగాణా వ్యాప్తంగా బోనాల జాతరఈ బోనాల పండుగ సందర్భంగా మహంకాళిని పూజించి, గ్రామదేవతలకు నైవేద్యాలను సమర్పిస్తారు. ఒక్క హైదరాబాద్లో మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో బోనాల జాతర జరుగుతుంది. మట్టికుండలో బోనాన్ని వండి అమ్మవారికి నివేదిస్తారు. భక్తిశ్రద్ధలతో మహంకాళి అమ్మవారిని పూజించి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, కరువు కాటకాలు లేకుండా ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ప్రార్థి స్తారు.గతంలో హైదరాబాద్లో ప్రజలు ప్లేగు వ్యాధి బారిన పడినప్పుడు మహంకాళి దేవి కటాక్షంతో ప్రజలు ప్లేగు నుండి బయటపడ్డారు.

## ఇండియాతో ఈజీ...
### అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు




**అమెరికా:**భారత్ పై అగ్రరాజ్యం అమెరికా సుమారు 26శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై ఒక ఒప్ప ందం కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో వైట్ హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. ఈ ఒప్పందం గురించి స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్ తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అన్నారు.

అవును... ఈ నెల ప్రారంభంలో పలు దేశాలపై డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇందులో 200 శాతం సుంకాల సౌండ్స్ కూడా వినిపించాయి. అయితే.. 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అగ్రరాజ్యం విరామం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలపై ఘాటుగా స్పందించిన పలు దేశాలు.. ప్రతీకార చర్యలకు దిగాయి.


అయితే... భారత్ మాత్రం అలాంటి ఆలోచన చేయకుండా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా అడుగులు వేసింది. ఇందులో భాగంగా... ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్నికి అడుగులు పడ్డాయి. ఈ నేపథ్యంలో చర్చలు జరుగుతున్నాయి.

## పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల



**హైదరాబాద్:** తెలంగాణ 10వ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం మధ్యాహ్నం 2.15 గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రవీం ద్రభారతి జరిగే ప్రత్యేక కార్య క్రమంలో ఈ ఫలితాలను ఆయన రిలీజ్ చేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 92. 78 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గురుకులాల్లో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోలిస్తే 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు అయ్యింది. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ సారి కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికల కంటే బాలురు 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. టెన్త్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా 99.29 శాతంతో ప్రథమ స్థానంలో ఉండగా.. వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంలో నిలిచింది.మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది.

## టీడీపీకి మింగుడు పడని బీజేపీ నియామకాలు



**అమరావతి:**ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా ఉంటూ సొంతంగా బలం పెంచుకునే ప్రయ త్నం చేస్తున్నాయి. అందులో భాగంగా బీజేపీ ఈ సారి తమ పట్టు నిరూపించుకోవాలని భావిస్తోంది. గతం కంటే భిన్నంగా ఏపీకి సాయం విషయంలో కేంద్రం ఉదారంగా ఉంది. అవసరమైన మేర సాయం అంది స్తోంది. ఇదే సమయంలో రాజకీయ ంగానూ పట్టు బిగిస్తోంది. పక్కా వ్యూహా త్మకంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగా తాజాగా తీసుకున్న నిర్ణయాలు మాత్రం టీడీపీ కేడర్ కు మింగుడు పడటం లేదు.పట్టు బిగిస్తున్న బీజేపీఏపీలో రాజకీయం కొత్త మలుపు తీసుకుంటోంది. ఏపీలో బీజేపీ కూటమిలో భాగస్వామిగా ఉంటూనే పెద్దన్న పాత్ర పోషి స్తోంది. బీజేపీ నిర్ణయాలకు టీడీపీ, జనసేన అంగీకారం తెలపాల్సి వస్తోంది. కొద్ది రోజు లుగా చోటు చేసుకుంటున్న నిర్ణయాల్లో బీజేపీ అనుకున్న విధంగానే ఏపీలో రాజ కీయం చేస్తోంది. ఏపీలో బీజేపీకి ఎనిమిది అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అయితే, బీజేపీకి ఏపీ నుంచి ప్రస్తుతం రెండు రాజ్యసభ సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం నామినేషన్ వేసిన అభ్యర్థి ఎన్నిక సైతం ఏకగ్రీవం కానుంది. దీంతో, వ్యూహాత్మకంగానే బీజేపీ మిత్రపక్షాల నుంచి రాజ్యసభకు ఎంపిక అయ్యే అవకాశం ఇవ్వకుండా.. తమ అభ్యర్థులనే ఖరారు చేస్తోంది. ఎన్నికల సమయంలో ఎంపీ సీట్ల విషయంలో.. ఇప్పుడు రాజ్యసభ స్థానాల విష యంలోనూ బీజేపీ పట్టు జారటం లేదు.

ఇక.. బీజేపీ నుంచి జరుగుతున్న నియా మ కాలు టీడీపీ కేడర్ కు నచ్చటం లేదు.



### సింహాచలం ఘటనలో
## తీవ్రంగా బాధపడ్డా..

**హైదరాబాద్:** సింహాచలం ఘటన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. సింహాచలం ఆలయంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందడంతో తీవ్రంగా బాధపడ్డానని, మరణించిన వారి కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నానని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అలాగే దురదృష్ట కర సంఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.కాగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గాయపడ్డారు.

## పెంచికల్ దిన్న ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు






**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )** :పెంచికల్ దిన్న ప్రాథమిక పాఠశాల నందు పదవ తరగతి పరీక్ష కు 37 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకాగా అట్టి విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని వారిలో స ద్దల గీతిక 556, జి శృతి 554, సిరికొండ సౌమ్య 535, చంద్రవర్ధిని 535, ఉత్తీర్ణత సాధించారని ఇట్టి విజయాన్ని సాధించిన విద్యార్థులకు ఉపాధ్యా యులు గ్రామ పెద్దలు, యువకులు అభినందనలు తెలియజేశారు

## పదవ తరగతి ఫలితాలలో సుజాత విద్యానికేతన్ ప్రభంజనం...



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**66వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యాని కేతన్ హసన్ పర్తి పాఠశాల పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. కే. శివ చరణ్ 560/600 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. పదవ తరగతి రాసిన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు. పది మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు వచ్చాయి. 555 పి. దాత్రి మైత్రి, 552 వై. రితిమ, 543 పి.హాస్య ప్రగతి, 537 పి. అనీష్, 533 ఏ.లక్ష్మీ చందన, 527 కే.హర్షిని, 507 ఎం. సిరి చైతన్య, 507 ఎస్. క్రాంతి కుమార్, 501 పి. వైష్ణవి మార్కులు సాధించారు. 560/600 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన శివ చరణ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మరియు వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ అభినందించారు 100% ఉత్తీర్ణత సాధించడంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగింది.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధులతో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 30 ఏప్రిల్:** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు సామ బాల్ రెడ్డి కృషితో ,చిమ్మన గోట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వేసవికాలంలో వారి దాహము తీర్చడం కొరకు మంచినీటి సౌకర్యం కల్పించిన బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,కొత్త శ్రీనివాస్ రెడ్డి,కాట్నపల్లి రవి, మిట్టపల్లి మధు,పండు నరేష్,సామ సంతోష్, గుంటి మహేష్ , కొమ్ముల భూపతిరెడ్డి, దుర్మట్ల కనకయ్య, సింగిరెడ్డి చంద్రారెడ్డి, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప్పరపల్లి లక్ష్మణ్, పిన్నికాశి అనిల్ ,గుంటి మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## కుల గణనపట్ల కేంద్రం సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం



**హైదరాబాద్ (మన ప్రజాప్రతిని దినపత్రిక):**రాబోయే జన గణనలో కుల గణన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం బీసీల విజయమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... ఏనాడో బ్రిటిష్ హయాంలో 1931 లో చివరిసారిగా దేశంలో కులగణన జరిగిందని అప్పటినుంచి కులగణన జరపాలని బీసీ సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తుంటే కేంద్రం దిగివచ్చిందని ఇది బీసీల విజయమని ఆయన అభి వర్ణించారు... కులగణన జరిగితే బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎంతో న్యాయం జరుగుతుందని చట్టసభల్లో జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు 56% రాజకీయ రిజర్వేషన్ తో పాటు విద్యా ఉద్యోగం వైద్యంలో కూడా వారికి తగు రీతిలో న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో చేస్తున్న ఆందోళన ఫలితంగా ఇది సాధ్యమైనదని ఆయన వ్యాఖ్యానించారు ముందుగా తెలంగాణలో బీసీ కుల గణన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి... ఆయన ధన్యవాదాలు తెలియజేస్తూ గతి లేని పరిస్థితుల వల్లే కేంద్రం దిగివచ్చిందని ఆయన అన్నారు

## పదవ తరగతి ఫలితాలలో ఆర్బిట్ ప్రభంజనం




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధిం చారని ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో ఎం.వినీల్ రెడ్డి 581,టి.సంజనా రెడ్డి 580, ఏ.విశాల్ రెడ్డి 573,ఐ.వర్షిత్ 571 మార్కులు సాధించారు.120 మంది విద్యార్థులలో 90 మార్కులు కి పైగా ఇంగ్లీషులో 68,సైన్స్ లో 63, మ్యాథమెటిక్స్ లో 47, సోషల్ లో 40, తెలుగులో 30 మరియు హిందీలో 14 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు.ఈ సందర్భం గా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి,డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం139వమే డేని జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు:దండు ఆదినారాయణ

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 30:** ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటం ఉధృతమై అనేకమంది కార్మికులు క్రమ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించుకున్న 8 గంటల పరిధినాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నేటి కార్మిక వర్గం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని 139 సంవత్సరాల మేడే ఉత్సవాలను రేపు సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించ నన్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు రేపు సత్తుపల్లిలో సిపిఐ ఏఐటి యు సి ఆధ్వర్యం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం ఉన్నట్లు ఆయన తెలిపారు




ఉదయం ఏడు గంటలకు జేవియర్ ఓసి సింగరేణి కిష్టారం ఓసి సిఎస్పి సింగరేణి కోటర్స్ సిపిఐ కార్యాలయ స్థలం లలిత కుమారి హాస్పిటల్ రోడ్డు బిల్డింగ్ వర్కర్స్ ఆటో వర్కర్స్ ఫుట్పాత్ వ్యాపారుల సంఘం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి పట్టణం ఇంకా అనేక ప్రాంతాల్లోమండలం లోనే అనేక గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఈ వేడుకల్లో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే వేడుకలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.కె యాకోబు ఉపాధ్యక్షులు శ్రీను మురళి నాగరాజు షౌకత్ రమేష్ సత్యనారాయణ కనకారావు ప్రసాదు శ్రీను వెంకట్ రాంబాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన టాలెంట్ స్కూల్

**డివిజన్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్, ఎం ఈ ఓ రాజేశ్వరరావు.**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్30:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాలలో డివిజన్ ర్యాంకులు సాధించిన టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, విద్యార్థి చక్రపు సహస్ర 584/600 మార్కులు సాధించి సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ విద్యార్థి వాళ్ళ తండ్రి ఒక ఆటో డ్రైవర్. అదేవిధంగా 582 మార్క్స్ జలధాని తన్మయ్ శ్రీజ. ఈ విద్యార్థి వాళ్ళ తండ్రి జలదాని సూరిబాబు నోటరీ ఆఫీసులో చేస్తారు , అదేవిధంగా వంట్ల సాయి తేజస్విని 573 మార్క్స్, షేక్ పర్వీన్ 572 మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా 11 మంది విద్యార్థులకు 550 పైగా ఎక్కువ మార్కులు రావడం



జరిగింది. 46 మంది విద్యార్థులలో 27 మంది విద్యార్థులకు 500 పైగా ఎక్కువ మార్కులు రావడం జరిగింది.అదేవిధంగా 100% ఉత్తీర్ణత కూడా సాధించడం జరిగింది డివిజన్ ర్యాంక్ లను సాధించిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి




మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వర్ రావు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# పత్రికా సమావేశం నిర్వహించిన.... రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి రెడ్డి రెడ్డి వారి గురవారెడ్డి......

**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:** శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు అమరావతి రాజధాని పనులు పునర్నిర్మాణంపై పత్రికా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అయిన ప్రజా రాజధాని అయిన మన అందరి రాజధాని అమరావతి పనుల పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రివర్యులు నవ్యాంధ్ర నిర్మాత సైబరాబాద్ నిర్మాణ కర్త అమరావతి సృష్టికర్త అయినటువంటి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో రెండో తారీకున ప్రారంభించడం శుభ పరిణామం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అమరావతి రాజధాని అన్ని విధాల ఉపయోగకరం అన్నారు 2014 నుండి 19 వరకు నారా చంద్రబాబునాయుడు పై ఉన్న నమ్మకముతో 29 వేల అన్ని వర్గాలకు చెందిన రైతు కుటుంబాలు 33 వేల ఎకరాలను భూ సమీకరణ విధానం ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు ఆరోజు రైతుల త్యాగాలకి విలువనిస్తూ అమరావతి రాజధాని నిర్మాణాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది మరి 2019లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన సైకో విధానాలతో అమరావతి రాజధానిని విధ్వంసం చేసి రాజధాని రైతులను కులాల పేరుతో ప్రజల్లేకి విష ప్రచారాన్ని పంపి వారందరినీ నట్టేట ముంచి నటువంటి దుర్మార్గమైన సైకో జగన్మోహన్ రెడ్డి అన్నారు మరి ఆనాడు మంత్రులుగా ఉన్న బొత్స సత్యనారాయణ రాజధాని ప్రాంతాన్ని స్మశానమన్నారు స్పీకర్ గా ఉన్న వ్యక్తి రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ఎడారి అన్నారు మరి గత 19 24 మధ్య ఐదు సంవత్సరాల కాలం మరి ఆ ఎడారి స్మశానం నుంచి పరిపాలన సాగించారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం ఆనాడుచంద్రబాబు నాయుడు కట్టినటువంటి సచివాలయం అసెంబ్లీ శాసన మండలి భవనాల నుండి నుంచి పాలన చేసిన జగన్ ఏం సమాధానం చెప్తాడని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామన్నారు రాజధాని రైతులు శాంతియుతంగా 1500 రోజులు పైచిలుకు వివిధ మార్గాలలో నిరసన తెలిపి అదే



విధంగా అమరావతి నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తే వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టారో వారి మీద ఏ విధంగా అక్రమ కేసులు పెట్టారు మనమంతా చూసామన్నారు మరి స్థానికంగా శ్రీకాళహస్తిలో కూడా అప్పటి శాసన సభ్యుడుగా ఉననటువంటి మధుసూదన్ రెడ్డి ఏ విధంగా ఇబ్బంది పెట్టాడో ప్రజలందరికీ తెలుసు అందువలన ఎన్నికల్లో వారికి వారి పార్టీకి గోరిగట్టారని ప్రతి పక్ష స్థానం గల్లత్తు చేశారు అని అన్నారు మరి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈరోజు రాజధాని నిర్మాణాన్ని అక్కడ భవనాలను నాణ్యతని ఐఐటి నిపుణుల ద్వారా పరిశీలించి మరియు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఒప్పించి మెప్పించి 15 వేల కోట్లు ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతా ఉంది అన్నారు 49 వేల కోట్ల అభివృద్ధి పనులను అనుమతులు సాధించడం జరిగిందన్నారు నిరంతరం ప్రజల కోసం ప్రజల పక్షా నుండి అహర్నిశలు కష్టపడే మహానేత నారా చంద్రబాబునాయుడు అన్నారు అదేవిధంగా మరి చంద్రబాబు నాయకత్వంలో కూటమీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా వేలాది కోట్ల రూపాయల్ని కేంద్రం నుంచి తీసుకొచ్చి కాపాడడం జరిగింది మరి అదేవిధంగా ప్రత్యేక రైల్వే జోన్ తీసుకురావడం జరిగింది రైల్వే లైన్ల అభివృద్ధిని 1300 కోట్లు పైచేలుకు సాధించడం జరిగిందన్నారు మరి కేంద్ర ప్రభుత్వం సఖ్యత గుండి నిరంతరం నవ్యాంధ్ర అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నటు వంటి ముందుచూపు కలిగినటువంటి మన కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడేటటువంటి ఒక దార్శినికుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు గతంలో విజన్ 20 20 తో ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ లాంటి నగరాన్ని నిర్మించినటువంటి ఆ యొక్క ఫలాలను తెలుగు ప్రజలకు అందించినటువంటి గొప్ప నాయకుడు అయినటువంటి నారా చంద్రబాబు నాయుడు గారు తన అనుభవాన్ని రంగరించి ఈరోజు విజన్ 2047 లక్ష్యముతో పనిచేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో భాగంగా లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం మరి ఒక నిబద్ధత కూడినటువంటి పరిపాలన అందించడం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమపాళ్లలో ప్రజలకు అందించేటటువంటి గొప్ప నేత నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అన్నారు మరి రేపు జరుగుతున్నటువంటి అమరావతి పునర్నిర్మాణం పనులను శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి మన అమరావతి నిర్మాణంలో మనము కూడా పాలుపంచుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ మరి రాజధాని అమరావతి లో అన్ని కులాల ప్రజలు మమేకమై ఆనాడు 33,000 ఎకరాలని చంద్రబాబు నాయుడు గారి పై నమ్మకము తో ఇవ్వడం జరిగింది మరి వాళ్ళ పోరాట ఫలితం ప్రజలందరూ 2024 ఎన్నికల్లో విధ్వంశికర మైనటువంటి ఆ ప్రజావేదిక కూల్చివేతతో అమరావతిని అటకెక్కించి పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయలేనటువంటి ఒక అసమర్థమైన ఆటవికమైన పరిపాలన సాగించేటటువంటి సైకో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరిగింది అన్నారు ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్య నిర్వాహకకార్యదర్శి అస్మత్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర చౌదరి నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య ఎస్సీ సెల్ నాయకులు దారా పండు పార్టీ బీసీ నాయకులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డిను అడిగి తెలుసుకొవడంతో పాటు,స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్ని సెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న



విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐ ని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్ వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పని తీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గోన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ సూర్యాపేట షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికి సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట టౌన్ మహిళా రక్షణ చట్టాలు, మహిళల పట్ల వేధింపులపై పిర్యాదు, డయల్ 100, సైబర్ మోసాల నుండి రక్షణ, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ, మూఢనమ్మకాలు, సత్ప్రవర్తనతో పిల్లల పెంపకం మొదలగు అంశాలపై షాపింగ్ మాల్ మహిళా వర్కర్స్ కి అవగాహన కల్పించడం జరిగినది. సందర్భంగా షీ టీమ్స్ ఇన్చార్జి మహిళా ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం చేసే చోట మహిళలను గౌరవించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని అన్నారు, సాంకేతికత పెరగడం వల్ల అదే స్థాయిలో సైబర్ మోసాలు మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు మెసేజ్లు అవగాహన లేకుండా అపరిచితులు తెలపడం బ్యాంక్ అకౌంట్ వివరాలు వ్యక్తిగత వివరాలు అపరిచితులు తెలపడం వల్ల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ మొడం జరిగితే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలని కోరారు.



# పది ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో సాధించిన ప్రభుత్వ పాఠశాలలు




**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల మండల కేంద్రంలోని నేరేడు చర్ల, పెంచికల్ ది న్న,రా మాపురం నందు గల మహాత్మ జ్యోతీభా పూలే తెలంగాణ బిసి గురు కుల పాఠశాల (బాలుర),యందు చదువుతున్న 10వ తరగతి విద్యార్థు లు, ఈరోజు ప్రకటించిన పది ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి, మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. G.సాయిశివ( 545),B.రాజేష్(539), K.సాయిగణేష్(533), P.పృథ్వీ(528), B.రవికిరణ్ (525) మార్కులతో పాఠశాలలో వరుసగా మొదటి ఐదు స్థానాల్లో నిలిచినందుకు అభినందిస్తూ అదేవిధంగా ఈ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు..

# దేవన్నపేట హై స్కూల్ లో మండల్ టాపర్ గా నిలచిన శ్రావ్య



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. వీరిలో విద్యార్థినీ వనపర్తి శ్రావ్య, ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో 562/600 మార్కులు సాధించి, హసన్ పర్తి మండలం లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల్ టాపర్ గా నిలవడం చాలా గర్వ కారణం. ఈ విజయానికి వెన్ను దన్నుగా నిలిచిన పాఠశాల ఉపాధ్యాయులు, మరియు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి శ్రావ్యను అభినందించారు.

# సివిల్ రైట్స్ డే సందర్భంగా... ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి అంజిమేడు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు...



**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**ఈరోజు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు ఏర్పేడు మండలం పోతుమానుగుంట ఎస్సీ కాలనీ నందు ఏర్పేడు శ్రీకాంత్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మరియు పోలీస్ సిబ్బంది రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే ప్రోగ్రాం నిర్వహించి వారి యొక్క హక్కులని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పదవీ విరమణ పొందిన ఏఎస్సై ని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ బుధవారం రోజు పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వర రావుని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావుని ఎస్పీ ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ,పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు,పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎం. దానయ్య ఎస్సై పిసిఆర్ ఖమ్మం.కె. నాగరాజు ఎ ఎస్సై ఖమ్మం త్రీ టౌన్ పిఎస్..జె కాంచన దేవి ఎల్‌జిఎస్ ( సీపీ కార్యాల యం) ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్ ఐ కామరాజు,పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి

**మన ప్రజా ప్రతి నిధి //యాదగిరిగుట్ట:**కొనుగోలు కేంద్రంలో రైతులకు , హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి.బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని మైలారిగూడెం గ్రామంలో గల పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించు



కోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూభారతి లక్ష్యం

**-ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గా**

**-రెవెన్యూ వ్యవస్థను బలోపేతానికి చేయడమే భూభారతి లక్ష్యమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అన్నారు.**

**మన ప్రజాప్రతి నిధి//యాదాద్రి భువనగిరి :**

యాదగిరిగుట్ట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొం దించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు హాజరయ్యారు.వీరితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చేతన్య రెడ్డి గారు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం,భూ వివాదల



శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదారని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ,భూధాన్,అసైన్డ్,దేవాదాయ,భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా CCLA కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని,ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మదైతే ఎమ్మార్వో, ఆర్డీవో,జేసీ,కలెక్టర్కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చన్నారు .ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు .రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్‌లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు,పేదలు కోట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు. ధరణి అన్నదమ్ములు,కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు.ప్రభుత్వం తెచ్చిన కొత్తచట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు తెలిపారు.

# పోతిరెడ్డి పల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**ప్రజలు హక్కులను కాపాడుకోవాలి చేర్యాల ఎస్సై నీరేష్**

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం జరిగినది,ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై నీరేష్ , చేర్యాల ఆర్ఐ ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవాలని,అలాగే దళితులపై దాడులు, భూఆక్రమణలు, ఇంకా మూఢనమ్మకాలతో ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు ఎస్సై నిరేష్ మాట్లాడుతూ ఎవరైనా అపరిచేత వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన, చేతబడి బాణామతి అనే మూఢనమ్మకలతో ప్రజలను ఇబ్బంది పెట్టిన అలాగే దళితుల పట్ల ఎవరైనా





అనుచితంగా ప్రవర్తించిన పై అధికారులకు తెలియజేయాలని కోరారు అలాగే సిపిఐ కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో 300 ఎకరాల అసైన్ ల్యాండ్ ఉన్నదని అందులో 70 ఎకరాల ల్యాండ్ ను 30 సంవత్సరాల క్రితం దళితులకు ఇతర కులస్తులకు ఎకరం చొప్పున పట్టా పాస్ బుక్కులు ఇచ్చిందని ఆ తరువాత ల్యాండ్ పట్టాలు రద్దు చేసిందని, ఆ భూమి కబ్జాగురైందని అన్నారు ఈ విషయమై ఎమ్మార్వో, ఆర్ ఐ,కి వినతి పత్రాలు అందజేశామని దయచేసి ఈ ల్యాండ్ విషయంలో ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, కలగజేసుకొని రద్దు చేసిన పట్టాలను మళ్లీ తిరిగి వారికి ఇవ్వాలని మిగతా భూమిని పేదవారికి పంచాలని గ్రామస్తులు కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్న, సన్న కారు రైతులకు ఉచిత న్యాయ సహాయం

**భూభారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ. జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్**

**మేళ్లచెరువు:(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్:: ప్రజా ప్రతినిధి రిపోర్టర్:** బుధవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ కస్తూరి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని లోపాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా, ప్రజలు ,మేధావులు ,నిపుణుల ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డొమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలను, సూచనలను సేకరించి భూభారతి చట్టం ని రూపొందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 రోజున భూభారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి 4 మండలాల్లో ఫైలెట్ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది అని తదుపరి జిల్లాకి ఒక మండలంలో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూభారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.గతంలో గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు వీఆర్వో ,వీఆర్ఏలు ఉండేవారని ధరణి చట్టం అమలులోకి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థ రద్దు కావడంతో రైతులు భూ సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక తహసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలు తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని, మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకు రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూభారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేశారని రెవెన్యూ వ్యవస్థ బలపరిచేందుకు తహసీల్దారులకి ఆర్డీవోలకు



వారి స్థాయిని బట్టి అధికారాలు ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమైన అధికారాలు మాత్రమే కలెక్టర్ కి ఇస్తూ అలాగే ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించి అధికారాలు వికేంద్రీకరణ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ధరణిలో పట్టా అమలులో ఏమైనా తప్పులు దొర్లితే సవరణకు అవకాశం లేకుండా పోర్టుల ద్వారానే పరిష్కరించవలసి ఉండేదని తెలిపారు. కానీ భూభారతి ద్వారా తహసిల్దారు వద్ద పొరపాటు జరిగితే ఆర్డిఓ కి ,ఆర్డిఓ వద్ద పొరపాటు జరిగితే కలెక్టర్ కి అప్పీలు చేయవచ్చు అని తెలిపారు.పాత పాస్ పుస్తకంలో భూమి ఉన్నవారికి విస్తీర్ణం మొత్తం నమోదు కాని వారు ,సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ నమోదు అయిన భూముల తొలగింపు ,కబ్జాలో ఉండి పాత పాస్ పుస్తకం నుండి ప్రస్తుతం ఆన్లైన్లో లేకపోవడం లాంటివి భూభారతి ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి వారికి భూహకులు కల్పించి పాసుపుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీలు వేసి రక్షించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో ఒకసారి భూమిపై కోర్టు కేసు ఉంటే ఆ సర్వే నెంబరు అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయడం జరిగిందని భూభారతిలో మాత్రం కోర్టు వివాదం ఉన్నవారికి భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ లావాదేవీలు చేసేటప్పుడు కొన్న భూమికి అమ్మిన వారి మిగిలిన భూమికి హద్దులతో కూడిన మ్యాప్ ని పాస్ పుస్తకాల్లో ప్రింట్ ఇస్తారని తెలిపారు.మనుషులకి ఆధార్



నెంబర్ లా గానే భూములకి భూధార్ యూనిక్ నెంబర్ ఇస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.రెవెన్యూ బృందాలు గ్రామాల వారిగా భూ సమస్యలు పరిశీలించి రైతులకు మేలు జరిగేలా పాసుపుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరూ భూభారత చట్టం గురించి తెలియని ప్రజలకు చెప్పాలని సూచించారు.తదుపరి జిల్లా అదనప కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కరించేందుకు భూభారత చట్టం రూపొందించారని తెలిపారు. ధరణి అమలు తర్వాత వీఆర్వో వీఆర్ఏలు రద్దు కావడం తాసిల్దార్ కి అధికారాలు లేకపోవడంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. ధరణిలో చిన్న చిన్న సమస్యలకి కోర్టుల చుట్టూ రైతులు తిరిగినారని ,భూభారతిలో అప్పీల్ వ్యవస్థ చేర్చారని తెలిపారు. మేళ్లచెరువు మండలంలో 1620 సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని ,వాటిని క్రమబద్ధీకరించి రికార్డులలో నమోదు చేసి వారికి పాసు పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. త్వరలో రెవెన్యూ వ్యవస్థ బలపరిచేందుకు గ్రామ పాలనాధికారులు రాబోతున్నారని జూన్ రెండు తర్వాత భూ సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మేళ్లచెరువు తహసీల్దార్ జ్యోతి పిపిటి ద్వారా భూభారతి చట్టమును రైతులకు క్లుప్తంగా సెక్షన్ల వారీగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు మండల స్పెషల్ అధికారి పద్మ ,ఎంపీడీవో కాజా ,అజగర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ముఖ్, దేవాలయ చైర్మన్ శంబిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్.

**చింతలపాలెం మండలం సూర్యాపేట జిల్లా//హుజూర్నగర్:: ప్రజా ప్రతినిధి :** చింతలపాలెం మండలం వదినేపల్లి వద్ద ఉన్న పులిచింతల విద్యుత్ తయారీ కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్నందన్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా పులిచింతల పవర్ ప్లాంట్ ఎస్ ఈ జేస్య నాయక్ కలెక్టర్ కి టర్బన్స్ ద్వారా విద్యుత్ తయారీ విధానం, విద్యుత్ సరఫరా విధానాన్ని క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఏడిఎస్ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ సురేందర్ రెడ్డి ,ఎంపీడీవో భూపాల్ రెడ్డి ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్- భక్తవత్సలం నాయుడు(డి.ఎస్.పి)

### 13 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు రికవరీ పథకం ప్రకారం వృద్ధురాలను హతమార్చిన దుండగులు





**ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి జిల్లా రాగహేంద్రనగర్ జరిగిన దారుణమైన వృద్ధ మహిళ హత్య 30వ తారీఖున 12 గంటల సమయంలో మధ్య జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది.పోలీసులకు అందిన సమాచారం వరకు అనుమానస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల కథనం మేరకు తిరుపతి జిల్లా రాఘవేంద్ర నగర్ లో వృద్ధ మహిళ కొండేశ్వర (64) అనే మహిళ ఇటీవల కువైట్ నుంచి వచ్చి రాఘవేంద్ర నగర్ లో నాలుగవంతస్తుల ఇల్లు అధ్యక్షుడు తన జీవన పాటి కొనసాగిస్తూ ఉన్నది ఆమెకు ఇద్దరు కొడుకులు మరియు ఒక కుమార్తె కలదు, వారు వివాహాలు చేసుకొని తిరుపతిలోనే వేరువేరుగా కాపురాలు ఉంటున్నారు. అదే బిల్డింగ్ లోకాపురం ఉంటున్న జగదీష్ (ఏ -1), ఉయ్యాల హర్షిత,బండీ పవన్ కుమార్ (ఏ -3), జమ్మలమడుగు శేషిరేఖ (ఏ -4), గూడూరు మురళి (ఏ -5) కొండేశ్వరంతో చనువుగా ఉంటూ ఆమెకు చేదోడు వాదోడుగా ఉన్నట్టు నటిస్తూ మీకు దగ్గరయి పథకం ప్రకారం ఆమె నగలు డబ్బులు కాజేయాలని దురుద్దేశంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా హర్షిత (ఏ -2) తన భర్త జగదీష్ (ఏ -1)తో కలిసి కుట్రపన్ని, అనంతరం జగదీష్ తన స్నేహితుడు పవన్ (ఏ -3), పవన్ ప్రియురాలు శపిరేఖ (ఏ -4) మరియు మరొక స్నేహితుడు మురళి (ఏ -5)ను ఈ కుట్రలో భాగస్వామ్యం చేస్తున్నారు.2025 ఏప్రిల్ 10 తేదిన రాత్రి పదిగంటల తరువాత మూడవ అంతస్తులో నివసించే బంటే బయటకు వెళ్లిన సందర్భాన్ని ఉపయోగించుకొని ఐదుగురు నిందితులు బాధితురాలు సంతోషమ్మ ఇంటికి వెళ్లి ఆమెను హర్షిత (ఏ -2) చెందినా చున్నీ సహాయముతో గొంతు నులిమి అనంతరం దాన్ని ఆత్మహత్యగా నమ్మించేలా ఆమె తనంతటా తానుగా ఉరి వేసుకొన్నట్లు మేకు చెందినా చీర తో ఆమె గదిలో వున్నా ఫ్యాన్ కు వురి వేసుకున్నట్లు సృష్టించినారు, ఆమె వద్ద ఉన్న 129 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండుజతల వెండి కాలీ గోలుసులు మరియు 35,000/- రూ.లు నగదు అపహరించి, వారి గదిలోకి పెళ్లి నిద్రించారు. మరుసటి రోజు ఏప్రిల్ 11న నిందితులు తిరుపతి నుండి శ్రీకాళహస్తికి వెళ్లి, సాయంత్రము తిరిగి ఏమీ తెలియనట్టు ప్రవర్తించారు.వాసులు మృతురాలు ఫోన్ చేసిన కాల్ కలవడం లేదని ఎదురింటి వారి సహాయంతో ఆమె కొడుకు, మనవళ్లు పై అంతస్తులోని ఐరన్ గేట్ లాక్ పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగ ఉరి వేసుకొని ఉన్న పరిస్థితినిగమనించి పోలీసులకు సమాచారం అందించగా, అలిపిరి పోలీస్ స్టేషన్లో అనుమానస్పద మరణంగా కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించారు.తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్, భక్తవత్సలం నాయుడు డి.ఎస్.పి ఆదేశాల మేరకు అలిపిరి పోలీస్ స్టేషన్ సిఐ రామకిషోర్ వారి పర్యవేక్షణలో ఎస్ఐలు నాగార్జున రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి వారి సిబ్బంది టీములుగా ఏర్పడి దుండగులను తిమ్మనాయుడుపాలెం బస్టాండ్ సమీపంలో అరెస్టు చేసి వారి నుంచి దొంగతనం జరిగిన బంగారు ఆభరణాలు, డబ్బు ను రికవరీ చేశారు ఇందులో భాగంగా డి.ఎస్.పి వారికి రివార్డులు బహుమతులు అందజేశారు.మీడియా సమావేశంలో డిఎస్పి భక్తవత్సలం నాయుడు మాట్లాడుతూ దొండగల్ పైన పలు పోలీస్ స్టేషన్లో 17 కేసులు ఉన్నట్లు సత్తు కాజేయాలని దురుద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు.

# ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ కొరకు మే 2 న జరిగే రాష్ట్ర మన్యం బంద్ ను జయప్రదం చెయ్యండి..

### ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కిలో మోస్య,సోమేల నాగులు ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి కొరకు డిమాండ్..



**అనంతగిరి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్ పై ఆదివాసీ ప్రజా సంఘాలు తీవ్ర అబ్యంతరాన్ని వ్యక్తతం చేసాయి.షెడ్యూల్ ఏరియాలో 100 శాతం ఆదివాసీ రిజర్వేషన్ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గిరిజన నేతలు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో మే 2 వ తేదీన జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కిల్లో మోస్య, సోమేల నాగులు,ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, షెడ్యూల్ ఏరియాలో 100 రిజర్వేషన్ పై ఎటువంటి స్పష్టత లేకుండా ఇవ్వడం వల్ల ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను,కేవలం 24 ఎస్టీటీ పోస్టులు కేటాయించడంతో 94 శాతం పోస్టులు నాన్ ట్రైబల్స్ వెళ్లాయని చెప్పారు.గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో,రెగ్యులేషన్ 1ఆఫ్ 2021ను ఆమోదించినప్పటికీ, ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టలేదని వాపోయారు. 2024లో అరకు సభలో 2023 లో ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో 2024 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి ఆదివాసులకు 100% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,దానిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని నేతలు ఆరోపించారు.రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాలన్న,టిఎసి అభిప్రాయాన్ని పరిగణలకు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సంఘాల నాయకులు కొన్ని డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు. 1) గిరిజన అభ్యర్థులకు ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి. 2) ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేయాలి. 3) ఏజెన్సీ పోస్టులను జనరల్ డిఎస్సి నోటిఫికేషన్ నుంచి మినహాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కార్యదీక్ష తో పని చేస్తే పదవులు వరిస్తాయి






**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** దేశానికి ఉపయోగపడే నాయకులను తయారు చేసే కర్మగారం భారతీయ జనతా పార్టీ అని కార్యదీక్షతో పనిచేసే ప్రతి కార్యకర్తను పదవులు వరి స్తాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం ఈత కూట సత్యనారాయణ స్మారక కిరాణా వర్తక సంఘంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సభకు నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తలు నేతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాలను వివిధ కేంద్ర పథకాల అమలు తీరును పరిశీలించాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు.అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను కార్యకర్తలు విధిగా వీటిని సందర్శిచాలాన్నారు. పిల్లలకు పెట్టె పౌష్టికాహారం లో భాగంగా గుడ్డు, పాలు తగు పరిమాణం లో ఉన్నాయా లేదో చూడాలని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నెలనెలా ఇచ్చే పౌష్టికాహారం సరిగా అందుతుందో లేదో వాకబు చేయాలన్నారు. వారానికి ఒకసారి ఆయా కేంద్రలను సందర్శించాలని,ఉపాధి హామీ పనులు పరిశీలిం చాలని దిశా నిర్దేశం చేశారు.బాధ్యత తో పనిచేస్తే ప్రతి కార్యకర్త మంచి నాయకుడిగా గుర్తింపు పొందుతారని, పదవులు వేదుక్కుంటూ వస్తాయని అన్నారు. ఒక ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ మంత్రి పదవులే కాకుండా స్థానిక సంస్థల్లో పదవులు వాటంత అవే వస్తాయని,రాష్ట్రంలో సుమారు పదివేల ఆయుష్ హాస్పిటల్స్ పని చేస్తున్నాయని . పద్నాలుగు రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు, 105 రకాల మందులను ఉచితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.ప్రజలు ఈ సేవలు ఉపయోగించుకోవాల ని కోరారు.వాటి పనితీరును పరిశీలించి ఎప్పటికప్పుడు లోపాల పై అధికారులతో సమీక్షించాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ అంటే ఒక విశిష్టమైన కార్యకర్తలను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దే సంస్థని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పని చేస్తే మంచి గుర్తింపు హోదా లభించే అవకాశం మెండుగా ఉన్నాయని దీని ఉదాహరణగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రిగా పదవిని అలంకరించడమే అన్నారు.గతంలో పైడికొండల మాణిక్యాలరావు. ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులు చేపట్టడం ఈరోజు పాకా సత్యనారాయణ రాజ్యసభ అభ్యర్థిగా ఖరారు కావడం దీనికి నిదర్శన మన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా రెండోసారి ఎన్నికైన సోము వీర్రాజు ను నియోజకవర్గం కన్వీనర్ ఈతకోట తాతాజీ, రామగాని సత్యనారాయణ,బిజెపి రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ అధ్యక్షులు టి. భోగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పెదపోలు వీర రాఘవులు, పసుపులేటి రామారావు, కొండపల్లి నగేష్,పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, చిట్యాల రాంబాబు,రూరల్ మండల అధ్యక్షులు సమయమంతుల కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్ ఘనంగా సత్కరించారు.రాజ్యసభ అభ్యర్థి పాకాకు సత్కారంబిజెపి రాజ్యసభ సభ్యుడుగా అధిష్టానం ఎంపికచేసిన పాక సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. పాక సత్యనారాయణ మాట్లాడుతూ 45 ఏళ్లుగా సాధారణ కార్యకర్తగా ఉంటూ వివిధ పార్టీ పదవులు అలంకరించిన నన్ను రాజ్యసభకు పంపించిన పార్టీకి రుణపడి ఉంటానన్నారు. ప్రతి కార్యకర్త కూడా పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వాటి అంతట అవే వస్తాయని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ ప్రతీకార్యకర్త, నాయకుడు తమ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలన్నారు. జిల్లా పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కరి ప్రభాకర బాలాజీ,బిజెపి సీనియర్ నాయకులు తమ్మిశెట్టి సత్యనారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పెద్దపోలు రాఘవులు,తనబుద్ధి భోగేశ్వరావు, నరిసే సోమేస్వరరావు,పసుపులేటి వెంకటరామారావు,కొండపల్లి నాగేష, రామగాని సత్యనారాయణ గారు. తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను. పెంటపాడు మండల అధ్యక్షుడు .దత్తు ప్రసాదు గారు.రూరల్‌మండలఅధ్యక్షుడు.సమయంతులకాశి పాల్గొన్నారు

# సింహాచలం దేవస్థానం వద్ద గోడ కూలిన ప్రమాదంలో భక్తుల మృతి బాధాకరం

### జనసేన పార్టీ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి




**పాయకరావుపేట :**విశాఖ జిల్లా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఆలయం వద్ద గోడ కూలిన ప్రమాదంలో భక్తులు మృతి చెందడం చాలా బాధాకరమని జనసేన పార్టీ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు.భారీ వర్షానికి గోడకూలి ఎనిమిది మంది వరకు భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు మరి కొంత మందికి గాయాలవ్వడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయనమృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించటం జరుగుతోందన్నారు.చందనోత్సవం విజయవంతం చేయాలని ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టినా,భారీ వర్షం కురవటంతో దురదృష్టకర సంఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన తీవ్ర విచారు వ్యక్తం చేశారు.

# నూతన ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి వాసంశెట్టి శుభాష్



**రామచంద్రపురం** నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి వెల్ల గ్రామం వద్ద నూతన 33/11 కెవిఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. బుధవారం మంత్రి వెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన 33/11 కేవి ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ద్రాక్షారామ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో వేసవి కాలంలో అధిక లోడ్ కారణంగా ఉప విద్యుత్ కేంద్రంపై భారం పడుతుండడంతో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతునాయన్నారు. లో వోల్టేజ్ సమస్యలను అధిగమించడానికి నూతనంగా వెల్ల గ్రామంలో రూ 3 కోట్ల 5 లక్షల 67 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా 33/11 కే వి ఉప విద్యుత్ కేంద్రాన్ని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం మూలంగా ద్రాక్షారామ విద్యుత్ ఉపకేంద్రం పై లోడు భారం తగ్గడం తోపాటు వెల్ల, వెల్ల సావరం, ఏరుపల్లి, హసన్బాద, ఉండూరు, బికె పాలెం, ద్రాక్షారామ, కన్నడ తోట, ఆదివారపు పేట గ్రామాల కు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వీలవుతుందన్నారు. పనులు వేగవంతం చేసి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టే సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను

# చేర్యాలలో పలు వివాహాలకు హాజరై జంటలను ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామని నియోజక వర్గం:**సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోనీ పలు వివాహ కార్యక్రమాలకు హాజరై జంటలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, శివ ప్రసన్న గార్డెన్ లో చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన చేర్యాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం పరమేశ్వరి దంపతుల కుమారుడు సాయి ఉమేష్ మద్దూరు మండలం తోర్నాల బెక్కంటి మాజీ ఎంపిటిసి ఆకుల యాదగిరి మేనకోడలు మానస వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందించిన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆకునూరు గ్రామంలో శ్రీ రుద్ర శత చండీయాగ కార్యక్రమం

### ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి డిసిసి జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి






**మన ప్రజా ప్రతినిధి దిన పత్రిక చేర్యాల జనగామ నియోజకవర్గం:**చేర్యాల మండల కేంద్రంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ రుద్ర సహిత శత చండీయాగం కార్యక్రమానికి హాజరైన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మురవి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి మాట్లాడుతూ శత చండీ యాగం గ్రామంలో చేయడం ఎన్నో జన్మల పుణ్యం అని ఈ యాగాల వల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని జనగామ నియోజకవర్గంలోని ప్రజలు అందరూ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించాను అని అన్నారు చండీయాగం నిర్వహించిన భైరవభట్ల చక్రధర్ నాగిళ్ళ హరికృష్ణ కొడకండ్ల రాధాకృష్ణశర్మ వేద పండితులకు నియోజకవర్గ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్:: ప్రజా ప్రతినిధి రిపోర్టర్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యువజన నాయకులు రాహుల్ గాంధీ ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోనతం చిన్న వెంకటరెడ్డి పిలుపుమేరకు నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దీన్నే గ్రామంలో జై బాపూ ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పీఠిక మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలతో కాంగ్రెస్ నాయకులు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పెంచికల్ దీన్నే గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమాచనేని కృష్ణయ్య మండల నాయకులు కొంజేటి. జ్యోతి బాబు, వల్లంశెట్టి కృష్ణయ్య, పారుపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంశెట్టి వెంకటేశ్వరరావు ,రెండు హరిబాబు ,కోడిబిక్షం, కోడి సైదులు, సిరికొండ రామకృష్ణ, కోడి రెక్క పవన్, సిద్ధపంగు సోమయ్య, రాములు, రవి ,శ్రీను ,అభి,రవి, కోడి రెక్క అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో పగలు రాత్రి అనే తేడా లేకుండా...... ద్విచక్ర వాహన దొంగలు పేట్రేగిపోతున్నారు......




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**తిరుపతి జిల్లాలో అనేక ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలించేవారు రోజురోజుకు పెరిగిపోతు న్నారని చెప్పుకోవాలి ప్రతిరోజు ప్రతి కోడలిలో ప్రతి సర్కిల్ లో పోలీస్ సిబ్బంది అనేక రకాలుగా తనిఖీలు చేపట్టిన కూడా పోలీసులు కళ్ళు కప్పి మరి దొంగతనాలకు పాల్పడుతు న్నారు..జిల్లాలో ఏదో ఒక చోట ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు చోరీలకు గురవుతూనే ఉన్నాయి అందులో భాగంగా ఈరోజు ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కట్టా ముని సుబ్బయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని టీవీఎస్ ఎక్సెల్ ఏపీ 03 సి బి 3619 అనే ద్విచక్ర వాహనాన్ని పట్టపగలు రహదారి పక్కన ఆపి తన సొంత పనుల మీద పక్కన ఇంటి వద్దకు వెళ్లడం జరిగింది.అదే అదునుగా భావించిన దొంగలు దొంగి లించడం జరిగిందని వాహనదారుడు వాపోయారు. ఇలాంటి దొంగతనాలు పట్టణాలకే పరిమి తం అనుకుంటే పల్లెల్లో కూడా జరగడం చూసి ప్రజలందరూ భయాందోళన చెందుతున్నారు.